నర్సంపేట: జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సార్‌కు నివాళి

జయశంకర్ సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు, నాయకులు

నర్సంపేట/ఖానాపురం/రాయపర్తి/నల్లబెల్లి/కాశీబుగ్గ, జూన్ 21: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13వ వర్ధంతిని శుక్రవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సంపేటలో సార్ చిత్రపటానికి బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నామాల సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఐర్ల నర్సింహరాములు, బండి రమేశ్, తిరుమల సదానందం, మండల శ్రీనివాస్, బీరం నాగిరెడ్డి, నాయిని వేణు, మద్దెల సాంబయ్య, నాగరాజు, పల్నాటి సందీప్, బొల్లెపల్లి కమల్, వినయ్, అజయ్, హేమంత్ పాల్గొన్నారు. అలాగే, విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురిమిల్ల సుదర్శనాచారి, పట్టణ మాజీ అధ్యక్షుడు దేవోజు సదానందం ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖానాపురం మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు పూలమాల వేశారు. ఎంపీడీవో భారతి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బాలు, పూలు, వెంకన్న, రాములు, యాదగిరి, ఉపేందర్ పాల్గొన్నారు. రాయపర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంతోపాటు కాంగ్రెస్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటాలకు ఆయా పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ రంగు కుమార్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆశ్రఫ్‌పాషా, ఉపేందర్, కిషన్‌నాయక్, భాస్కర్, రవీందర్, శ్రీనివాస్, ఆఫ్రోజ్‌ఖాన్, మల్లయ్య, మచ్చ రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖానాపురం : నివాళులర్పిస్తున్న ఎంపీపీ

రాయపర్తి : నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ కుమార్, నాయకులు

నల్లబెల్లిలోని జీపీ కార్యాలయ ఆవరణలో జయశంకర్ చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుడు భట్టు సాంబయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. టీఆర్ఎస్ నాయకులు పరికి నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సహాయ పరిశోధన సంచాలకుడు డాక్టర్ రావుల ఉమారెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గంగదేవిపల్లిని సందర్శించిన బృందం

బృందం సభ్యులతో కూసం రాజమౌళి

గీసుగొండ, జూన్ 21: జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా తలుపుల మండలంలోని 11 గ్రామాల అభివృద్ధి కమిటీలకు చెందిన 40 మంది సభ్యులు రాయలసీమ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ట్రైనింగ్ సెంటర్, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలతోపాటు గ్రామానికి అందించే తాగునీటి సౌకర్యాన్ని పరిశీలించారు. అనంతరం ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధిని శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి వారికి వివరించారు. ప్రజలు, ప్రభుత్వాల భాగస్వామ్యంతో గ్రామం అన్నివిధాలా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ కమిటీల సభ్యులు సుశీల, సరోజన, బాలవికాస కోఆర్డినేటర్ రమాదేవి పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి

మాట్లాడుతున్న బొమ్మినేని రవీందర్‌రెడ్డి

గిర్మాజీపేట/కాశీబుగ్గ, జూన్ 21: వ్యాపార సమస్యలపై అందరికీ ఎల్లవేళలా అండగా ఉండి పరిష్కరిస్తానని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. వరంగల్ 26వ డివిజన్ చార్‌బౌళిలోని పద్మశాలీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం లక్ష్మీపురం మోడల్ మార్కెట్ వ్యాపారులు ఏర్పాటు చేసిన తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహాయక సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు బిట్ల కృష్ణ సమక్షంలో నిర్వహించిన మొదటి వార్షికోత్సవానికి రవీందర్‌రెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంఘం బలోపేతానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పిస్తానని సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేశ్‌బాబు, చైల్డ్ వెల్ఫేర్ మాజీ చైర్మన్ మండల పరశురాములు, కార్పొరేటర్ చింతాకుల అనిల్, సంఘం సభ్యులు పావనీ భాస్కర్, సామల రాజు, సూరయ్య, మురళి, ప్రకాశ్, శేఖర్, మహేశ్, హరి పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఆపాలని ఆందోళన

చెన్నారావుపేట, జూన్ 21: కోనాపురంలో తాగునీటి చేతిపంపు పక్కనే ఓ వ్యక్తి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం చేపట్టగా, గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వం చేతిపంపు ఏర్పాటు చేసింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గృహ నిర్మాణం చేపట్టి బోరింగ్ సమీపంలో సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాడు. చేతిపంపు నీళ్లు కలుషితమయ్యే అవకాశం ఉండడంతో స్థానికులు ఆందోళన చేశారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాశీబుగ్గ : యోగా చేస్తున్న కలెక్టర్ సత్య శారదాదేవి

కాశీబుగ్గ : సీకేఎం కళాశాల మైదానంలో యోగా చేస్తున్న విద్యార్థులు

ఆరోగ్యప్రదాయిని.. యోగా

- నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి..
- యోగా గురువుల సూచన
- ఘనంగా అంతర్జాతీయ యోగా డే

కరీమాబాద్/గిర్మాజీపేట, జూన్ 21: 'యోగా ఆరోగ్యప్రదాయిని. నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలి' అని యోగా గురువులు సూచిస్తున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో పిల్లలు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. ఇందులో భాగంగా వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కివీ స్కూల్, న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ పాఠశాల, కాకతీయ, బ్రిలియంట్ స్కూళ్లలో యోగా వేడుకలు నిర్వహించారు. గురువులు పిల్లలతో యోగాసనాలు వేయించారు. హనుమకొండ హంటర్‌రోడ్ సాయినగర్ కాలనీలోని వరంగల్ ఐసీఏఐ బ్రాంచ్ కార్యాలయంలో యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ భగవాన్‌దాస్ ముందడా మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత, ఏకాగ్రతను పెంచుకొని ఒత్తిడిని జయించొచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, కోశాధికారి సత్యనారాయణ, కార్యదర్శి ఎం సుజిత్, స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ మన్నెం రామకృష్ణ, కొయ్యల రాజు, వినీల్ బాల్నె భగవాన్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ వాసవీ క్లబ్ వారు స్టేషన్‌రోడ్‌లోని కృష్ణకాలనీ హైస్కూల్ హెచ్ఎం గంప అశోక్‌కుమార్ సమక్షంలో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు.

తనువు, మనసును ఏకం చేసే సాధన..

కాశీబుగ్గ: తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనే యోగా అని కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు. ఓసిటీ స్టేడియంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువజన క్రీడలు, ఆయుష్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి యోగాసనాలు వేశారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగా ఫర్ సెల్ప్ అండ్ సొసైటీ అంశంపై ప్రపంచవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతీయ జీవన విధానంలోనే యోగా ఇమిడి ఉందని, దైనందిన జీవితంలో మనం చేసే ప్రతి పనిలో యోగా ఉందన్నారు. ఉదయం యోగాకు కొంత సమయం కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీసీవో సంజీవరెడ్డి, డీపీఆర్వో ఆయూబ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్, డీవైఎస్‌వో సత్యవాణి, జీఎం నరసింహమూర్తి, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, ఎన్‌వైకే కోఆర్డినేటర్, ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుడికాల అశోక్‌కుమార్, డీసీఎస్ శివప్రసాద్‌రెడ్డి, మెప్మా డీసీఎం రేణుక పాల్గొన్నారు. అలాగే, దేశాయిపేటలోని సీకేఎం కళాశాల మైదానంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో యోగా వేడుకలు నిర్వహించారు.

నర్సంపేటలో యోగా డే ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నర్సంపేట/చెన్నారావుపేట/గీసుగొండ/నల్లబెల్లి/పర్వతగిరి: యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని బిట్స్ చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. నర్సంపేటలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో యోగా వేడుకలు నిర్వహించారు. గీతాంజలి పాఠశాలలో యోగా గురువు సదానందాన్ని సన్మానించారు. అలాగే, చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఎంపీడీవో గోవిందరావు యోగాసనాలు వేశారు. ఉప్పరపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను యోగా ఆకారంలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్‌రాజు, సూపరింటెండెంట్ దయాకర్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో విద్యార్థులు యోగాసనాలు వేశారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, మాదన్నపేట, లక్నేపల్లి, మహేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు యోగా విన్యాసాలు చేశారు. లక్నేపల్లి బిట్స్ కళాశాల, స్కూల్, ముగ్దుంపురం జయముఖి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు యోగా విన్యాసాలు ప్రదర్శించారు. నల్లబెల్లిలోని రామాలయం ప్రాంగణంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగా వేడుకలు నిర్వహించారు. పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, సిబ్బంది యోగాసనాలు వేశారు. విశ్వజెనిత్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్ విద్యార్థులతో యోగా సాధన చేశారు. ఎంపీవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిర్మాజీపేట: యోగా గురువు శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఐసీఏఐ వరంగల్‌బ్రాంచ్ చైర్మన్ భగవాన్‌దాస్ ముందడా, సభ్యులు

కరీమాబాద్ : న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ పాఠశాలలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

కరీమాబాద్: కివీ స్కూల్‌లో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

పర్వతగిరి : యోగా వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

చెన్నారావుపేట: ఉప్పరపల్లి పాఠశాలలో యోగా ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

నేడు కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్

గిర్మాజీపేట, జూన్ 21: దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నాల్గో శనివారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్‌లో భాగంగా నేడు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్పెషల్‌గ్రీవెన్స్‌సెల్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జీ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని డీడబ్ల్యూవో కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నెక్కొండ/చెన్నారావుపేట, జూన్ 21: నెక్కొండ 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని నర్సంపేట ఆపరేషన్స్ డీఈ ఆర్.శ్రీధర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. నేడు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే, నేడు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని డీఈ శ్రీధర్ తెలిపారు.

నేడు ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు

రాయపర్తి, జూన్ 21: మండలకేంద్రంలోని రైతువేదికలో వర్షాకాలంలో సంభవించే ప్రకృతి వైపరీత్యాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏవో గుమ్మడి వీరభద్రం తెలిపారు. వరదలు, పిడుగులు పడడం, అతివృష్టి, బలమైన ఈదురుగాలులు వీస్తున్న సందర్భంలో రైతులు, సకల వర్గాల ప్రజలు తమకు తాము ఎలా రక్షించుకోవాలో తెలియజేస్తారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మురుగు కాల్వలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న కార్పొరేటర్ పద్మ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కరీమాబాద్, జూన్ 21: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ పల్లం పద్మ అన్నారు. వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన డ్రైడే కార్యక్రమంలో భాగంగా 32వ డివిజన్‌లో మురుగు కాల్వల్లో దోమలు వ్యాప్తిచెందకుండా ఆయిల్‌బాల్స్ వేశారు. మాజీ కార్పొరేటర్ పల్లం రవి, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

కొబ్బరికాయ కొడుతున్న కార్పొరేటర్ కుమారస్వామి

రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులు

ఖిలావరంగల్, జూన్ 21: శివనగర్‌లోని మెట్లబావి అభివృద్ధికి రూ. 50 లక్షలు కేటాయించగా, శుక్రవారం 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి పనులకు శంకుస్థాపన చేశారు. మెట్లబావి మరమ్మతులు, లైటింగ్ తదితర పనులను ఈ నిధులతో చేపట్టనున్నారు. త్వరలోనే మెట్లబావి మరింత సుందరంగా రూపొందుతుందని స్థానికులు తెలిపారు.

బండ్ ప్లాంటేషన్ పనులు ప్రారంభించాలి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, జూన్ 21 : చెరువు కట్టలపై మొక్కలు నాటే పనులను వెంటనే ప్రారంభించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యాన విభాగం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె క్రిస్టియన్ కాలనీ నర్సరీ, కట్టమల్లన్న చెరువు, ముసలమ్మ కుంట ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. నర్సరీలోని పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హరితహారంలో నాటేందుకు మొక్కలు సిద్ధంగా ఉండాలన్నారు. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా చెరువు కట్టలపై మొక్కలు పెంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేశ్, అసిస్టెంట్ హార్టికల్చర్ అధికారి ప్రిన్సి పాల్గొన్నారు.

క్రిస్టియన్ కాలనీ నర్సరీని పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరదలపై అప్రమత్తంగా ఉండాలి

ఎన్‌డీఆర్ఎఫ్ దళం సభ్యుల మాక్ డ్రిల్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది

కాశీబుగ్గ, జూన్ 21: నగరంలోని మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌డీఆర్ఎఫ్ దళం సభ్యుల ఆధ్వర్యంలో వరదలు, భూకంపాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థులకు మాక్‌డ్రిల్ నిర్వహించారు. వరదలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్, హెచ్ఎం అరుణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ భగవాన్‌రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'నీట్ పేపర్ లీకేజీపై విచారణ చేపట్టాలి'

నర్సంపేట, జూన్ 21: నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని ఐక్యవిద్యార్థి సంఘాల నాయకులు జయ్యారపు అఖిల్, దిడ్డి పార్థసారథి, బొట్ల నరేశ్, గుర్రం అజయ్ డిమాండ్ చేశారు. నర్సంపేటలో ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాలతో పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కటారి ఉత్తమ్‌కుమార్, ఇమ్మడి రంజిత్, దూపటి రాకేశ్ పాల్గొన్నారు.

నర్సంపేటలో రాస్తారోకో చేస్తున్న ఐక్యవిద్యార్థి సంఘాలు

వేర్వేరు ఘటనల్లో చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

కాశీబుగ్గ, జూన్ 21: ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. రాజన్న సిరిసిల్లా జిల్లాలోని హనుమాన్ జంక్షన్‌కు చెందిన గంట తిరుపతి(35) రోడ్డు ప్రమాదంలో చేయికి గాయంకాగా, ఈ నెల 15న ఎంజీఎం దవాఖానలో చేరాడు. తనకు తల్లిదండ్రులు లేరని, భార్య వదిలిపెట్టి పోయినట్లు తెలిపాడు. యజమాని ఉన్నాడని, దవాఖానకు వస్తారని వైద్యులకు చెప్పాడు. 12రోజుల క్రితం ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొంది వచ్చినట్లు తెలిపాడు. శుక్రవారం మృతి చెందాడని, సంబంధీకులు మట్టెవాడ పోలీసులను సంప్రదించాలన్నారు.

కడుపునొప్పి భరించలేక..

రాయపర్తి : ఊకల్ గ్రామానికి చెందిన దీకొండ కరుణాకర్(40) వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. కరుణాకర్ గ్రామంలో జనరల్ స్టోర్స్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 19న కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగాడు. ఎంజీఎంలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

బంగారం షాపులో చోరీ

కాశీబుగ్గ, జూన్ 21: వరంగల్ విశ్వకర్మవీధిలోని బంగారం షాపులో చోరీ జరిగింది. మాణే సంజయ్ విశ్వకర్మవీధిలో బంగారం పనులు చేస్తున్నాడు. ఇటీవల దీపక్ అనే వ్యక్తి ద్వారా సురేశ్ ఓం బుల్లెట్ బంగారం షాపులో పనిలో చేరాడు. ఈ నెల 14న రాత్రి షాపులో కరగదీసిన 800 గ్రాముల బంగారు బిస్కెట్‌ను చోరీ చేశాడు. సురేశ్ గురించి ఆరా తీయగా మహారాష్ట్రలోని సతారా జిల్లా భాగ్యనగర్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీపీ నందిరాంనాయక్ మట్టెవాడ సీఐ తుమ్మ గోపితోపాటు క్లూస్ టీం సభ్యులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

కాశీబుగ్గ, జూన్ 21: ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని ఈవీఎం గోదాంలను కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి శుక్రవారం సందర్శించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన వీవీప్యాట్లను తొలగించారు. రాజకీయ పార్టీల సమక్షంలో పేపర్ రోల్స్, అడ్రస్ ట్యాగ్‌లను తొలగించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎన్నికల పర్యవేక్షకుడు విశ్వనారాయణ, నాయబ్ తహసీల్దార్ రంజిత్ పాల్గొన్నారు

వీవీప్యాట్స్‌లో పేపర్ రోల్స్‌ను తొలగిస్తున్న అధికారులు

'నకిలీ విత్తనాలను అరికట్టాలి'

చెన్నారావుపేట, జూన్ 21: నకిలీ విత్తనాలను అరికట్టాలని పేదల ఆర్థిక, రాజ్యాధికార సమితి వ్యవస్థాపకుడు సింగారపు ప్రేమ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలు విక్రయించే సీడ్స్ కంపెనీలను మూసివేయాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించి సహకరించాలన్నారు. సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాముగౌడ్, ఉపాధ్యక్షులు మధు, మంద వీరస్వామి, అశోక్‌రెడ్డి, మల్లయ్య, సాంబయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

ఘనంగా అగ్ని మినిస్ట్రీస్ 32వ వార్షికోత్సవం

కాశీబుగ్గ, జూన్ 21: నగరంలోని అగ్రి పెంతుకోస్తు ప్రార్థన మందిరంలో 32వ వార్షికోత్సవాన్ని బిషప్ డాక్టర్ నర్మెట్ట ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ స్పీకర్ డాక్టర్ శాలెం విక్రాంత్ వర్ధన్ తన సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో నర్ర సాగర్, పోలేపాక జాన్సన్, మార్క్, పసునూరి యాకోబు, కొంగర కుమార్, సతీశ్, సురేశ్, సుజిత్, ఆదిత్య, పాస్టర్లు యాకోబ్, సువర్ణరాజ్, కాలేబు, ఆరోగ్య, నవీన్, రాజు పాల్గొన్నారు.

'సదుపాయాలను వినియోగించుకోవాలి'

పర్వతగిరి, జూన్ 21: ఎస్సీ బాలుర వసతి గృహాలను విద్యార్థులు వినియోగించుకోవాలని వసతి గృహం అధికారి కంజర్ల రవికుమార్ సూచించారు. వసతి గృహంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. 9848920914లో సంప్రదించాలని కోరారు.

గ్రీన్‌ఫీల్డ్ సర్వేను పరిశీలించిన ఆర్డీవో

గీసుగొండ, జూన్ 21: మనుగొండలో గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద రైతులు కోల్పోతున్న భూములను వరంగల్ ఆర్డీవో దత్తు శుక్రవారం పరిశీలించారు. భూములు కోల్పోతున్నట్లు కొందరి పేర పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండగా, వారికి మోఖాపై భూమి లేకపోవడం, మరికొందరికి భూములు ఉన్నా పట్టాలు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలాంటి భూములను సర్వే చేయగా ఆర్డీవో పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ రియాజుద్దీన్, సర్వే ఇన్‌స్పెక్టర్ భుజంగరావు, ఆర్ఐ సాంబయ్య, సర్వేయర్ గోపికృష్ణ ఉన్నారు.

'నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు'

కరీమాబాద్, జూన్ 21: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు చెల్లిస్తామని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపు కోసం ఆమె పనులను పరిశీలించారు. టెండర